

ఆవర్తనం ప్రభావంతో రాగల రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలు ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠం 31.4, కనిష్ఠం 24.7 డిగ్రీలు, గాలిలో తేమ 67 శాతంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. -సిటీబ్యూరో, జూన్ 14 (నమస్తే తెలంగాణ)


నమస్తే తెలంగాణ

# హైదరాబాద్

హైదరాబాద్- మేడ్చల్

1 | హైదరాబాద్, ఆదివారం 15 జూన్ 2025 | HYDERABAD





**రోడ్డు ఇలా.. వెళ్లేదెలా** | అధ్వానంగా ముషీరాబాద్ మార్కెట్ రోడ్డు

భవన నిర్మాణాల సరళీకృత విధానాల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లోని రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రభావితం చేసేలా యూనిఫైడ్ డెవలప్‌మెంట్ అండ్ బిల్డింగ్ కోడ్‌ను వర్తింపజేయాలని భావిస్తున్నది. దీని ద్వారా హెచ్‌ఎండీఏ తరహాలోనే గ్రామాల్లోనూ భవన నిర్మాణ అనుమతులు అమల్లోకి రానున్నాయి. హైదరాబాద్ తరహాలో గ్రామాల వరకు ఏకరీతి నిర్మాణాల రూపకల్పనకు హెచ్‌ఎండీఏ ప్రధాన ఏజెన్సీగా వ్యవహరిస్తూ మార్గదర్శకాలకు కసరత్తు చేస్తున్నది. ఇదే కనుక జరిగితే... రాజధాని చుట్టూరా ఉన్న 11 జిల్లాలకే పరిమితమైన హెచ్‌ఎండీఏ నిబంధనలు... అన్ని గ్రామాలకు వర్తిస్తాయి. ఇందుకు హెచ్‌ఎండీఏ ఓ కన్సల్టెన్సీ సాయంతో కసరత్తు చేస్తుండగా, సమగ్ర అధ్యయనం తర్వాత తెలంగాణ వ్యాప్తంగా యూనిఫైడ్ డెవలప్‌మెంట్ అండ్ బిల్డింగ్ కోడ్ అమల్లోకి రానున్నది. -సిటీబ్యూరో, జూన్ 14(నమస్తే తెలంగాణ)

ఏకరీతి భవన నిర్మాణాల పేరిట ఉన్న విధానాల్లో మార్పులు చేసేందుకు సిద్ధమవుతున్నది కాంగ్రెస్ సర్కారు. రాష్ట్ర స్థాయిలో ఏకరీతి భవన నిర్మాణ విధానాలను రూపొందించే బాధ్యతను హెచ్‌ఎండీఏకు అప్పగించింది. దీనికి కన్సల్టెన్సీ సాయంతో యూనిఫైడ్ డెవలప్‌మెంట్ అండ్ బిల్డింగ్ కోడ్ కోసం హెచ్‌ఎండీఏ చర్యలు చేపట్టింది. దీంతో ప్రస్తుతం వేర్వేరుగా ఉన్న డీటీసీపీ, హెచ్‌ఎండీఏ అనుమతుల విధానం ఒకే తీరుగా ఉండనున్నది. ప్రస్తుతం హెచ్‌ఎండీఏ, డీటీసీపీ నిబంధనలతో అభివృద్ధి చేసిన వెంచర్లలో వేర్వేరు ధరల్లో భారీ వ్యత్యాసమే ఉంటుంది. కానీ ఒకే రీతి భవన నిర్మాణ అనుమతులతో ఓపెన్ స్పేస్, సెట్ బ్యాక్, రోడ్లు వంటి మౌలిక వసతుల విషయంలో చిన్న వెంచర్లు కూడా హెచ్‌ఎండీఏ మిగతా 3వ పేజీలో

# హెచ్‌ఎండీఏ రూల్స్

## నిర్మాణాల్లో ఏకరీతి మార్గదర్శకాలకు కసరత్తు






'గుడ్ మార్నింగ్ మణికొండ' శతదినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి కార్తిక్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు

గుడ్‌మార్నింగ్ మణికొండ అద్భుతం

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మణికొండ, జూన్ 14 : మణికొండ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన గుడ్‌మార్నింగ్ మణికొండ-ప్రజాభిప్రాయ సేకరణ ఆదర్శనీయమైనదని మహేశ్వరం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గత కొన్నిరోజులుగా నిర్వహిస్తున్న 'గుడ్‌మార్నింగ్ మణికొండ'-ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ శత దినోత్సవాన్ని పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ ఆధ్వర్యంలో అల్కాపూర్ టౌన్‌షిప్ సెలబ్రెటీ కన్వెన్షన్ హాల్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి కార్తిక్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 'గుడ్‌మార్నింగ్ మణికొండ' వంద రోజులు దిగ్విజయంగా ముగించుకున్న సందర్భంగా ఆమె పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపారు. దాదాపు రెండు లక్షల పైచీలుకు జనాభా ఉన్న మణికొండ మున్సిపాలిటీలో భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని బీఆర్‌ఎస్ సర్కారు రిజర్వాయర్లను నిర్మించిందన్నారు. నగర శివారు ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని ఆనాడు బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ. 1260 కోట్ల నిధులను అప్పట్లో మంజూరు చేసి మిషన్ భగీరథ ఫేస్-2 ద్వారా తాగునీటిని అందించేందుకు ప్రణాళికలు రూపొందించిందన్నారు. కార్మికులకు రూ. 6వేల నుంచి రూ.14వేల వేతనాలను పెంచిందన్నారు. మణికొండ మున్సిపాలిటీలో ఇంటి పన్నులపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. గుడ్‌మార్నింగ్ మణికొండ-ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గంలోనూ అమలు చేసేందుకు కృషి చేస్తామని సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఏడాదిన్నరగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమనే విషయం ప్రజలకు అర్థమైయిందన్నారు. ఓ వైపు సర్కారు వందరోజుల మిగతా 3వ పేజీలో

## గాంధీ.. ఏందీ దుస్థితి?


సమస్యల వలయంలో ఆసుపత్రి 6



# కోతల మోత.. బిల్లుల వాత

## వేసవి కంటే ఎక్కువైన అంతరాయాలు

- గతం కంటే రెట్టింపైన బిల్లులు
- గ్రేటర్‌లో పలుకాలనీల్లో ప్రజల ఇబ్బందులు
- ఇప్పుడు చెట్ల కటింగ్ అంటూ.. పవర్ కట్స్
- పనిచేయని హెల్ప్‌లైన్
- వినియోగదారుల ఆగ్రహం




గ్రేటర్‌లో మొన్నటి వేసవి కంటే ఇప్పడే విద్యుత్ కోతలు అధికమయ్యాయి. అవును.. ఎప్పుడు కరెంట్ ఉంటుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి గ్రేటర్‌లో నెలకొంది. వర్షాకాలం వచ్చిందంటే..గాలి దుమారంతో చెట్లు, కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడితే సరఫరా నిలిచిపోతుంటుంది. కానీ చెట్ల కటింగ్ పేరుతో విద్యుత్ శాఖ మెయింటెనెన్స్ పనులు చేపట్టడంతో చాలాచోట్ల సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండటం కొసమెరుపు అయితే.. వర్షాకాలానికి ముందే చేయాల్సిన పనిని ఇప్పడు చేస్తుండడంతో పనులన్నీ అడ్డదిడ్డంగా జరుగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండే..చిన్న వర్షానికి కూడా విద్యుత్ నిలిచిపోతుండటం..మరోవైపు కొన్ని చోట్ల అధిక బిల్లుల మోత మోగుతుండటం వినియోగదారులకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నది. -సిటీబ్యూరో, జూన్ 14(నమస్తే తెలంగాణ)

ఒకవైపు మెయింటెనెన్స్ పేరుతో విద్యుత్ కోతలు ప్రకటిస్తే.. అప్రకటిత కరెంట్ కోతలకు లెక్కే లేదు. గ్రేటర్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో రోజూ గంటలకొద్దీ కరెంట్ సరఫరా నిలిచిపోతుందంటూ వినియోగదారులు డిస్కంకు ఫిర్యాదు చేస్తున్నారు. అసలు ఈ సమయంలో కరెంట్ పోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. లోడ్ తక్కువే అయినా.. వర్షాలు సాధారణంగానే కురిసినా.. కరెంట్ పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే శేరిలింగంపల్లి, బడంగ్‌పేటతో పాటు పలుచోట్ల సాధారణంగా రావాల్సిన కరెంట్ బిల్లుల కంటే రెట్టింపుగా వచ్చాయని వినియోగదారులు వాపోతున్నారు. బడంగ్‌పేట ప్రాంతంలో చాలా ఇండ్లకు కరెంట్ బిల్లు ఎక్కువగా వచ్చిందని, ఇలా ఎందుకు వచ్చిందంటే సమాధానం చెప్పే వారు లేరని స్థానికులు వాపోతున్నారు. ఇక గృహజ్యోతి పథకం లబ్ధిదారులు సైతం జీరో బిల్లు మిగతా 3వ పేజీలో

# 'మాన్‌సూన్ ఎమర్జెన్సీ' టెండర్లకు నోటిఫికేషన్

సిటీబ్యూరో, జూన్ 14(నమస్తే తెలంగాణ):




మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ టెండర్ల కోసం శనివారం హైడ్రా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు వాహనాలతో కూడిన బృందాల కోసం రూ. 20కోట్ల అంచనాతో అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. స్టాటిక్ టీమ్స్‌లకు మరో రూ.8కోట్ల నుంచి రూ.9 కోట్ల వరకు అవసరమని అంచనా వేశారు. కాగా ఈ బృందాల బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం బలియాకు కాకుండా హైడ్రాకు అప్పగించడంతో వీటిని త్వరగా ఏర్పాటు చేసేందుకు కసరత్తు మొదలైంది. శనివారం సాయంత్రం నుంచి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. మొత్తం 130 టీమ్స్ కోసం టెండర్లు ఆహ్వానిస్తుండగా, మూడ్రోజుల్లో ప్రీబిడ్ మీటింగ్ ఏర్పాటు చేసి సంబంధిత ఏజెన్సీలు చేసే పనుల గురించి హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించనున్నారు. ఆ తర్వాత టెండర్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను స్వీకరించి.. తక్కువ కోట్ చేసిన వారికి బాధ్యతలను అప్పగిస్తామని, ఈ ప్రక్రియ మొత్తం వచ్చే గురువారంలోగా పూర్తి చేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

## ఆటో రెటిరోఫిట్మెంట్ చార్జీలు

# ప్రభుత్వమే భరించాలి

## టీపీటీయూ డిమాండ్



సిటీబ్యూరో, జూన్ 14 (నమస్తే తెలంగాణ) : పెట్రోల్, డీజిల్ ఆటోలకు రెటిరోఫిట్మెంట్‌ను ప్రభుత్వమే ఉచితంగా చేయించాలని టీపీటీయూ అధ్యక్షుడు వేముల మారయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఆటోలకు గిరాకీ లేక డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం ఏడాదికి ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ. 12వేలు ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చిందని వివరించారు. ప్రభుత్వం ఇటీవల 25వేల ఆటోలకు రెటిరోఫిట్మెంట్‌కు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో ఒక్కో ఆటోను రెటిరోఫిట్మెంట్ చేయిస్తే సుమారు రూ. 50వేల వరకు ఖర్చు వస్తుందన్నారు. గిరాకీ లేక కష్టకాలంలో ఉన్న ఆటో డ్రైవర్లు రూ. 50వేలు ఎక్కడి నుంచి తెస్తారని.. ఇప్పటికే వారి ఆటోల ఈఎంఐలు, పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి కిరాయిలు చెల్లించలేక సతమతమవుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటుంటే.. ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. కొత్త ఆటోలకు అనుమతి ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామమే అయినప్పటికీ గిరాకీ లేక ఆటో డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులను సైతం పరిష్కరించాలని కోరారు. షోరూంలు ఆటోలను అధిక ధరకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సీఎన్‌జీ వాహనాలకు ఫిల్లింగ్ స్టేషన్లు, ఎలక్ట్రిక్ ఆటోలకు తగినన్ని చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ సమావేశంలో బాహాబాహీకి దిగుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

# కాంగ్రెస్ మీటింగ్ రచ్చ రచ్చ

## ఎమ్మెల్యే వర్సెస్ కార్పొరేటర్ .. ఇరువర్గాల బాహాబాహీ

- పైరవీలు చేసేవారికి పదవులా.. ఊరుకునేది లేదు: కార్పొరేటర్ విజయారెడ్డి
- ప్రజల్లో పలుకుబడి ఉన్నవారికే పదవులు : ఎమ్మెల్యే దానం
- ఖైరతాబాద్ కాంగ్రెస్ సమావేశంలో తారస్థాయికి వర్గపోరు

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు మరోసారి తారాస్థాయికి చేరుకున్నది. పార్టీ నేతల మధ్య సమన్వయం కోసం బంజారాహిల్స్‌లోని లేక్‌వ్యూ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి వర్గీయుల మధ్య గొడవ జరగడంతో సమావేశం రసాభాసాగా మారింది. -బంజారాహిల్స్, జూన్ 14

రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నేతల మధ్య సమన్వయం తీసుకురావడంతో పాటు డివిజన్ కమిటీల ఏర్పాటు ప్రక్రియను చేపట్టేందుకు పీసీసీ ఆదేశాలతో ఖైరతాబాద్ నియోజకవర్గం పార్టీ నేతల సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. పార్టీ తరపున పరిశీలకులుగా సీనియర్ నేతలు వినోద్, సౌజన్య హాజరైన ఈ సమావేశంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, గ్రేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డీసీసీ అధ్యక్షుడు డా.రోహిణ్‌రెడ్డితో పాటు పార్టీ కార్పొరేటర్లు, ముఖ్యనేతలు పాల్గొన్నారు. సమావేశంలో అన్ని డివిజన్ల నుంచి నాయకులకు మాట్లాడే అవకాశం ఇచ్చిన తర్వాత ముఖ్యనాయకులు మాట్లాడేందుకు సిద్ధమవుతున్న తరుణంలో సమావేశ ప్రాంగణంలోకి వచ్చిన ఖైరతాబాద్ కార్పొరేటర్, పీసీసీ కార్యదర్శి విజయారెడ్డి తన అనుచరులకు మైక్ ఇవ్వడంతో వివాదం ప్రారంభమైంది. ముందుగానే స్థానిక నాయకులకు మైక్ ఇచ్చారని, ఇప్పటికే ఆలస్యమైందని, మీరు మాట్లాడాలంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించినా విజయారెడ్డి పట్టించుకోలేదు. తన అనుచరులతో మాట్లాడించడంపై ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో పాటు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అసహనం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో విజయారెడ్డి మిగతా 3వ పేజీలో



గొడవ పడుతున్న ఇరు వర్గాలను సముదాయించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ నేతలు



**అటు దోమలు.. ఇటు పందులు** | రాంగోపాల్‌పేట డివిజన్ నల్లగుట్ట నాలా పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న రోడ్డు దుస్థితి ఇది. వ్యర్థాలు తొలగించకపోవడంతో పందులు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. పరిసరాలు కొంపుకొడుతున్నాయి.